క్లుప్తంగా

నిబంధనలు పాటించాలి

నేరడిగొండ: ప్రతిఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని పటేల్ కేఎన్ఆర్ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ ఎం.సూర్యనారాయణ అన్నారు. ఎన్హెచ్ఏఐ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలు జనవరి 11 నుంచి 17 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. గురువారం నేరడిగొండ దాబా హోటల్ వద్ద వాహనదారులకు కరపత్రాలు అందజేసి అవగాహన కల్పించారు. ప్రాజెక్ట్ ఇన్చార్జి కె.రామ్మోహన్ రెడ్డి, టోల్ప్లాజా ఇన్చార్జి పూసపత్రి వినేష్, పెట్రోలింగ్, అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

తాంసి: భీంపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం 30 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భకోశ వ్యాధి నిపుణురాలు విజయలక్ష్మి ఆధ్వర్యంలో రక్త పరీక్షలు, స్కానింగ్ పరీక్షలు చేశారు. వైద్యాధికారి విజయసారథి న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది జ్ఞానేశ్వర్, సూపర్వైజర్ గంగాధర్, లూసి, ఏఎన్ఎంలు సరస్వతి, భాగ్యవతి, గోదావరి పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

గుడిహత్నూర్: స్థానిక పీహెచ్సీలో బాలింతలకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. మండల వైద్యాధికారి సాయిప్రియ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందజేస్తున్న కిట్లను వినియోగించుకోవడం ద్వారా బాలింతల్లో రక్తహీనత ఏర్పడకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. హెల్త్ సూపర్వైజర్ అన్నపూర్ణ, ఏఎన్ఎం సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

ఆదిలాబాద్: జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రానికి చెందిన బెస్ట్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు గురువారం మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లా కోర్పణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 48 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు అజీజ్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ధమ్మకీర్తి మహేందర్, వర్ష, దినేష్, చంద్రపూర్ మెడికల్ ఆఫీసర్ శాలిని, తరుణి పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

బోథ్: ఆపదలో ఉన్న పేదలను ఆదుకుంటానని తుల సుభాష్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు తుల అరుణ్ కుమార్ తెలిపారు. మండలంలోని సొనాలలో ఆయన సోదరుడు తుల అజయ్ కుమార్, సొసైటీ సభ్యులు మహిళలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమృత్ రావ్ పాటిల్, సంతోష్, సుధీర్ కుమార్, భీంరావ్ పాటిల్, రవీందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

జీవ కోటికి నీరే జీవనాధారం

నేరడిగొండ: సకల జీవకోటికి నీరే జీవనాధారమని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. మండలంలోని చిన్నబుగ్గారం గ్రామంలో చోలా మండలం, బాల వికాస ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫికేషన్ ప్లాంట్ను జెడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో చోలా మండలం, బాలవికాస మేనేజర్ కుమార్, సురేందర్, శ్రీనివాస్, సర్పంచ్ సుభాష్, ఉప సర్పంచ్ విలాస్, ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాథోడ్ విఠల్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం

తాంసి: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని తాంసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించారు. రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు గోవర్ధన్రెడ్డితో కలిసి హెచ్ఎం రాజేశ్వర్ రెడ్డి ఓటింగ్ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పవన్, సంతోష్, ఉమామహేశ్వర్, శ్రీనివాస్, అమరేందర్, సుజాత పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఇంద్రవెల్లి: మహిళలు, యువతులు అన్ని రంగాల్లో రాణించాలని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి అన్నారు. గురువారం ముందస్తుగా సంక్రాంతి పండుగ, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్లో ముగ్గుల పోటీలకు హాజరయ్యారు. మహిళల ప్రతిభ వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు సరైన వేదికన్నారు. అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం కార్యదర్శి రమేష్, ఏకలవ్య ఫౌండేషన్ సభ్యులు దిగంబర్, ముత్యం, సుమన్బాయి, ప్రహ్లాద్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ఇంద్రవెల్లి: యువత సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సునీల్ అన్నారు. గురువారం మండలంలోని అంజీ గ్రామంలోని ప్రజలతో సమావేశమై సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం రైతుల వద్ద పంట అమ్మిన డబ్బులు, రైతుబంధు డబ్బులు ఖాతాల్లో జమ అయిన విషయాన్ని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు ఫోన్లు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ అఫ్సర్, గ్రామస్తులు ముఖడే విష్ణు, గారులే దశరథ్, తదితరులు పాల్గొన్నారు.



ఆదిలాబాద్: నివాళులర్పిస్తున్న పాయల్ శంకర్


ఇచ్చోడ: నివాళులర్పిస్తున్న నాయకులు

ఘనంగా వివేకానంద జయంతి

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా గురువారం జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద 160వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలు యువజన సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పాయలశంకర్, న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. – సాక్షి, నెట్వర్క్


సిరికొండలో..


నేరడిగొండ: నివాళులర్పిస్తున్న నాయకులు


తలమడుగు: నివాళులర్పిస్తున్న నాయకులు


ఆదిలాబాద్: ఏఎస్పీ శ్రీనివాస్కు వివేకానంద చిత్రపటాన్ని బహూకరిస్తున్న నాయకులు



బోథ్: వివేకానందుని వేషధారణలో విద్యార్థులు


తాంసి: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


ఉట్నూర్: పూలమాలలు వేస్తున్న జెడ్పీ చైర్మన్


బేల: నివాళులర్పిస్తున్న నాయకులు

చిన్నారులను బడిలో చేర్పించాలి



గుడిహత్నూర్: అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఇచ్చోడ: చిన్నారులను బడిలో చేర్పించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కంట నర్సయ్య అన్నారు. గురువారం మండలంలోని కోకస్మన్నూర్లో బడి బయట ఉన్న పిల్లల సర్వే నిర్వహించారు. బడిబయట ఉన్న ఇద్దరు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించారు. చిన్నారులను పనిలో పెట్టుకోవద్దన్నారు. కేజీబీవీ సెక్టోరియల్ అధికారి ఉదయ శ్రీ, సీఆర్పీ శ్యాసుందర్, ఐఆర్పీ సురేష్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్రూరల్: బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జెడ్పీఎస్ఎస్ యాపల్గూడ కాంప్లెక్స్ సీఆర్పీ ఎస్.దేవదర్శన్ అన్నారు. గురువారం మండలంలోని అనుకుంట, కచ్కంటి గ్రామాల్లో సర్వే నిర్వహించారు. నలుగురు అమ్మాయిలు, ఒక అబ్బాయిని గుర్తించి బడిలో చేర్పించారు. నేటి బాలలే రేపటి పౌరులన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.

పిల్లలను పనిలో పెట్టుకోవద్దు

గుడిహత్నూర్: బడీడు పిల్లలను పనిలో పెట్టుకోవద్దని విద్యాశాఖ సెక్టోరియల్ అధికారులు ఉదయశ్రీ, నరసయ్య, సుజాత్ఖాన్ అన్నారు. గురువారం మండలంలోని సీతాగొంది, జవహర్ నగర్ గ్రామాల్లో హోటళ్లు, దాబాలను తనిఖీ చేశారు. పిల్లలను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బడిబయట ఉన్న ఇద్దరి పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించారు. ఇందులో జవహర్ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్రే చరణ్దాస్, సీఆర్పీలు సావిందర్, రమేష్ పాల్గొన్నారు.

పీహెచ్సీలో న్యాయవాదికి కాన్పు

తాంసి: భీంపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హైదరాబాద్లో హైకోర్టు న్యాయవాది సిరిగిరి శిల్పకు వైద్యులు బుధవారం సాయంత్రం ప్రసవం చేశారు. ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. వివరాల్లోకి వెళితే.. శిల్ప తల్లిగారి కూరు భీంపూర్ మండలంలోని లక్ష్మీపూర్. భర్త అశోక్తో కలిసి వృత్తిరీత్యా హైదరాబాద్లో ఉంటున్నారు. మంగళవారం ఆరోగ్య కేంద్రంలో చేరడంతో బుధవారం వైద్యులు కాన్పు చేశారు. తల్లిబిడ్డల ఆరోగ్య పరిస్థితిని వైద్యాధికారి విజయసారథి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

అంబులెన్స్లో మహిళ ప్రసవం

బజార్హత్నూర్: మండలంలోని జాతర్ల గ్రామానికి చెందిన అరుణ బుధవారం రాత్రి పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్కు ఫోన్ చేశారు. బజార్హత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చిన ఆమె 7వ కాన్పు కావడంతో మెడికల్ ఆఫీసర్ భీంరావ్ ముందు జాగ్రత్తగా ఆదిలాబాద్ రిమ్స్కు రిఫర్ చేశారు. మార్గమధ్యంలో నొప్పులు ఎక్కువ కావడంతో మన్నూర్ గ్రామం వద్ద అంబులెన్స్ను నిలిపి ఈఎంటీ గోపీ, ఈఆర్సీవో డాక్టర్ చక్రవర్తికి కాల్ చేసి వారి సలహాలతో పండంటి ఆడ శిశువుకు పురుడు పోశారు. రిమ్స్లో తల్లి, బిడ్డలను పరిశీలించిన డాక్టర్లు ఆరోగ్యం ఉన్నట్లు తెలిపారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి


బహుమతి అందజేస్తున్న మాజీ ఎంపీ

బజార్హత్నూర్: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆదిలాబాద్ మాజీ ఎంపీ గోడం నగేష్ అన్నారు. మండలంలోని జాతర్ల క్రీడా మైదానంలో వారం రోజులుగా కొనసాగుతున్న క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. కిన్వట్ (మహారాష్ట్ర), బజార్హత్నూర్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్లో కిన్వట్ జట్టు 46 పరుగుల తేడాతో బజార్హత్నూర్ జట్టుపై విజయం సాధించింది. గెలుపొందిన జట్టుకు రూ.25 వేలు, బజార్హత్నూర్ జట్టుకు రెండో బహుమతి రూ.15వేలు అందజేశారు. కార్యక్రమంలో తాంసి జెడ్పీటీసీ తాటిపెల్లి రాజు, బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్, ఇచ్చోడ ఎంపీపీ ప్రీతం రెడ్డి, సర్పంచ్లు శ్రీధర్రెడ్డి, ఫడ్ జ్ఞానేశ్వర్, సుభాష్, ఈశ్వర్, విజయ్, నారాయణ, అల్కే గణేష్, నాణం రమణ, చిల్కూరి భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ఆదిలాబాద్రూరల్: ఆటల పోటీలతో పిల్లలకు చదువుపై ఆసక్తి కలుగుతుందని వాగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేందర్ అన్నారు. గురువారం బాలికలకు ముగ్గుల పోటీలు, బాలురకు గాలిపటం పోటీలు నిర్వహించారు. ఎంపీఐ రామారావు విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ మడావి గోపాల్, ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ప్రతాప్, ఖయ్యుం, శ్రీనివాస్ వర్మ, పద్మావతి, పార్వతి, రవీందర్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

పరామర్శ

నేరడిగొండ: బీజేపీ ఓబీసీ మోర్చా నేరడిగొండ మండల కార్యదర్శి బక్రే శేఖర్ తాత ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ గురువారం ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికిగల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా ఉపాధ్యక్షుడు ఆమ్టే మాధవ్, తొడసం శంకర్, సాబ్లే సంతోష్, సోలంకి ప్రశాంత్, చొక్కపెల్లి రాములు, రాథోడ్ రాజశేఖర్ ఉన్నారు.

సన్మానం

నేరడిగొండ: నేరడిగొండ మండల విశ్వబ్రాహ్మణ సంఘం మండల కమిటీ సభ్యులను బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి సాకటి దశరథ్, జిల్లా ఉపాధ్యక్షుడు మాధవ్రావ్ ఆమ్టేలు సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మండాజి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామోజీ వెంకటరమణ, కోశాధికారి సుభాష్, నాయకులు తొడసం శంకర్, సాబ్లే సంతోష్, సోలంకి ప్రశాంత్, చొక్కపెల్లి రాములు, ధర్మపురి రాఘవులు, బాక్రె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా రమేశ్

నేరడిగొండ: బీజేపీ మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా తేజాపూర్ గ్రామానికి చెందిన జంగంపెల్లి రమేశ్ ఎన్నికయ్యారు. పార్టీ మండల కార్యాలయంలో గురువారం ఆయనను ఎన్నుకున్నారు. జంగంపెల్లి రమేష్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం కోసం తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆదిలాబాద్అర్బన్: ఆదిలాబాద్ పట్టణంలోని టీఎన్జీవో భవనంలో పురగిరి క్షత్రియ (పెరిక) సంఘం క్యాలెండర్ను సంఘం నాయకులు ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు దొడ అశోక్, కోశాధికారి సురేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, అశోక్, ప్రకాష్, మహేందర్, పోతారాజ్ గంగాధర్, అశోక్, బియ్యాల అనసూయ, లక్ష్మి, రాజు, రమేష్, పోచన్న పాల్గొన్నారు.

వాలీబాల్ కిట్టు పంపిణీ

ఇంద్రవెల్లి: మండలంలోని వడగామ్ గ్రామపంచాయతీ పరిధిలోని జెండగూడ గ్రామ యూత్ సభ్యులకు గురువారం పోలీసుస్టేషన్లో ఎస్సై సునీల్ వాలీబాల్ కిట్టు అందజేశారు. గ్రామీణ ప్రాంత యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకోరావాలని సూచించారు. కానిస్టేబుల్ అఫ్సర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

'స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం'

ఆదిలాబాద్టౌన్: సమాజ శ్రేయస్సే పరమావధిగా స్వచ్ఛంద సంస్థలు చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆడిటోరియంలో గురువారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని స్మైల్ సొసైటీ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 50 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు రాగా.. వారిని అభినందించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కేమ శ్రీకాంత్, సభ్యులు రవికాంత్ యాదవ్, మహమ్మద్ రఫీ, సురేష్, రామకృష్ణ, సాయి గౌడ్, వంశీ, విశాల్, కిరణ్, మతిన్, ధమ్మపాల్, బండారి దేవన్న పాల్గొన్నారు.

ఐటీ కంపెనీ పరిశీలన

ఆదిలాబాద్టౌన్: జిల్లా కేంద్రంలోని ఐటీ కంపెనీ బీడీఎన్టీ ల్యాబ్ను ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ గురువారం పరిశీలించారు. వసతుల గురించి ఉద్యోగులను అడిగి తెలుసుకున్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంలో ఐటీ టవర్ కల్ప వృక్షంగా మారనుందన్నారు.

'కంటివెలుగు' విజయవంతం చేయండి


నార్నూర్: అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో



తాంసి: మాట్లాడుతున్న ఎంపీడీవో భూమయ్య

తాంసి: గ్రామాల్లో ఈనెల 18 నుంచి చేపట్టే కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో భూమయ్య అధికారులకు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వైద్యసిబ్బందితో కలిసి సర్పంచ్లకు, పంచాయతీ కార్యదర్శులకు కంటివెలుగుపై అవగాహన కల్పించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ రేఖ, ఎంపీవో సుధీర్రెడ్డి, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు సదానంద్, వైద్య సిబ్బంది తులసీరాం, నగేష్ పాల్గొన్నారు.

భీంపూర్లో..

భీంపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం కంటివెలుగు నిర్వహణపై అధికారులు, ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. జెడ్పీటీసీ సుధాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, భీంపూర్ సర్పంచ్ లింబాజీ, వైద్య సిబ్బంది జ్ఞానేశ్వర్, సూపర్వైజర్ గంగాధర్, సర్పంచ్లు పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంలోని రైతువేదికలో ఎంపీపీ తుల శ్రీనివాస్ అధ్యక్షతన, ఎంపీడీవో లక్ష్మణ్ గురువారం కంటి వెలుగుపై అవగాహన కల్పించారు. కంటి పరీక్షల అనంతరం ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అతికోద్దిన్, ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో జీవన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, శ్రీధర్ రెడ్డి, వైద్యులు నవీన్ రెడ్డి పాల్గొన్నారు.

నార్నూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులతో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో రమేశ్ మాట్లాడుతూ ఈనెల 18 నుంచి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందన్నారు. 18 ఏళ్లు పైబడిన ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో స్వప్నశీల, హెల్త్ సూపర్వైజర్లు చరణ్దాస్, సత్తవ్వ పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబురాలు

తాంసి: భీంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు ముందస్తుగా సంక్రాంతి సంబురాలు జరుపుకున్నారు. పాఠశాల హెచ్ఎం శిల్ప విద్యార్థులకు గాలిపటాలు పంపిణీ చేశారు. అనంతరం బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లింబాజీ, ఉప సర్పంచ్ రవీందర్, ఉపాధ్యాయులు శివారెడ్డి పాల్గొన్నారు.

ఆదిలాబాద్టౌన్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదిలాబాద్ పట్టణంలోని సరస్వతి శిశు మందిర్లో గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. యువతులు, విద్యార్థినులు హాజరయ్యారు. ఆలోచింపజేసే విధంగా రంగు రంగుల ముగ్గులను వేశారు. మరికొంత మంది పండుగ విశిష్టతలు తెలియజేసేలా రంగవల్లులు వేశారు.

ఇచ్చోడ: మండల కేంద్రలోని ఫస్ట్స్టెప్, సన్షైన్ పాఠశాలల్లో గురువారం సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. గురువారం నుంచి పాఠశాలలకు సెలవులు కావడంతో ముందుస్తుగా పాఠశాల ఆవరణలో భోగి మంటలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన పలువురికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


ఆదిలాబాద్టౌన్: ముగ్గులు వేస్తున్న మహిళలు

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలో వివేకానంద పాఠశాలలో గురువారం సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముగ్గులు వేశారు. అనంతరం గాలి పటాలు ఎగురవేసి సందడిగా గడిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ చైతన్య, కరస్పాండెంట్ ఇస్తారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


ఇచ్చోడ: సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు


బోథ్: పాల్గొన్న విద్యార్థులు

క్రికెట్ పోటీలు ప్రారంభం

నార్నూర్: మండల కేంద్రంలోని తొడసం వంశస్థుల ఆరాధ్యదైవం ఖందేవ్ జాతర సందర్భంగా గురువారం క్రికెట్ పోటీలను ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ శ్రీరాంనాయక్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అలాగే ప్రజల మధ్య స్నేహభావం పెంపొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బానోత్ గజానంద్నాయక్, పీఏసీఎస్ చైర్మన్ అడే సురేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావు, డైరెక్టర్ కాంతరావు దుర్గే, కొర్రెళ్ల మహేందర్, సికుందర్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.